డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 7న పి.గన్నవరం నియోజకవర్గం మెగా జాబ్ మేళా సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ హిమాన్షు శుక్లా సోమవారం కలెక్టరేట్‌లో విడుదల చేశారు. ఈ జాబ్ మేళాలో సుమారు 14 కంపెనీల్లో సుమారు 850 ఖాళీలు భర్తీ చేయడానికి పి.గన్నవరం లక్ష్మీ ఐటిఐ కాలేజ్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ జాబ్ మేళాని నిరుద్యోగ యువత యువకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన వివరాలకు 8247645389, 9603161039 నెంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి నువుర్ అజయ్, డిఆర్‌ఒ వెంకటేశ్వర్లు, డిఆర్‌డి పీడీ ఎ.శివప్రసాద్, వికాస పీడీ రమేష్ పాల్గొన్నారు.

ముందుకు సాగని జల్ జీవన్..

సామాన్యుడికి అందని తాగునీరు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మనిషికి కనీస అవసరమైన తాగునీరు సగటున రోజుకు 40 లీటర్లు నీటిని అందిస్తున్నామంటూ అధికారులు వేస్తున్న లెక్కలు క్షేత్రస్థాయిలో ఎక్కడా కనబడడం లేదు దీంతో ప్రైవేటు ప్లాంట్లలో తాగునీరుని కొనుక్కుని తాగే పరిస్థితి నెలకొంది.

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇంటింటికీ తాగునీరు అందించాలని లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా పనులు చేపడతాయి. జిల్లాలోని 22 మండలాల్లో 1,348 ఆవాసాల్లో రూ.515 కోట్లతో 1,834 పనులు చేసేందుకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు ఇప్పటివరకు 915 పనులు పూర్తయ్యాయి. 919 పనులు నిలిచిపోయాయి. కాంట్రాక్టర్లకు బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో ఎక్కడ పనులు అక్కడే నిలిపివేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టే ఈ పనులకు 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం, 50 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం పిఇఎంఎస్ అకౌంట్లో జమ చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అకౌంట్లో డబ్బులు జమ చేసిన తర్వాతే, కేంద్ర ప్రభుత్వం ఖాతాకు నిధులు మళ్లిస్తుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ అకౌంట్‌కు నిధులు మళ్లించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఈ ఖాతాకి నిధులు మళ్లించడం లేదు. దీంతో బిల్లులు ఆగిపోవడంతో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. నియోజకవర్గంలోని 4 మండలాల గ్రామాల్లో 223 పనులకు గాను రూ.102.8 కోట్లు మంజూరు కాగా 50 శాతం పనులు పూర్తయ్యాయి. 80 శాతం పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. 93 పనులు ఇంకా మొదలు పెట్టలేదు. పూర్తయిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారు.

మండలం 17 గ్రామాల్లో 33 ఆవాసాల్లో ఇంటింటికీ తాగునీరు అందించేందుకు రూ.19 కోట్ల నిధులు మంజూరయ్యాయి. రూ.7.50 కోట్లతో పనులు పూర్తయినట్లు ఇంజనీరింగ్ అధికారులు చెప్తున్నారు. 33 ఆవాసాలు గాను 9 ఆవాసాల్లో పనులు పూర్తయ్యాయి మిగతా గ్రామాల్లో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. దీంతో తాగునీరు ఇంటి వద్దకే వస్తుంది అనుకునే సామాన్యుడి కల నెరవేరలేదు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సమన్వయ లోపం లేక నిధులు లభ్యత లేకపోవడం వంటి పలు కారణాలతో పనులు నిలిచిపోయాయి. దీంతో సామాన్యునికి తాగునీరు అందని ద్రాక్షగానే మిగిలింది. దీంతో ప్రైవేట్ ప్లాంట్లలో తాగునీరు డబ్బులు ఇచ్చి కొనుక్కునే పరిస్థితి నెలకొంది ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు మాత్రం మనిషికి సగటున రోజుకు 40 లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నామంటూ లెక్క చూపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం ఇవేమీ కాన రావడం లేదు

ఆత్రేయపురంలో నిరుపయోగంగా ఉన్న పైపులు

వాడపల్లి గ్రామంలో నిరుపయోగంగా ఉన్న పైపులు

నాసిరకం పైపులతో పనులు

గ్రామీణ ప్రాంతాలో ఏవైనా పనులు చేపడితే ఆ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సమావేశం ఏర్పాటు చేయాలి. వారి ప్రాంతాల్లో జరిగే పనుల గురించి వివరించి మినిట్స్ తయారు చేసి పనులు జరిగే విధానాలు తెలియజేసి పనులు గ్రామస్తుల పర్యవేక్షణలో పనులు నిర్వహించాలి. కానీ ఇవేమీ ఇక్కడ కానరావు. దీంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా నాసిరకం పైపులు వేసి పనులు చేస్తున్న పట్టించుకున్న వారే లేకుండా పోయారంటున్నారు. దీంతో పనులు జరిగిన కొద్ది కాలానికి పైపులైన్లు లీకేజీలు ఏర్పడి తాగునీరు కలుషితమై అక్కడ ప్రజలు రోగాల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నారు.

అధికారుల పర్యవేక్షణలోనే పనులు

జల్ జీవన్ పనులకు సంబంధించి మా పర్యవేక్షణలోనే పనులు నిర్వహిస్తున్నాము. కాంట్రాక్టర్ ఒప్పందం కుదుర్చుకున్న ప్రకారమే నాణ్యమైన పైపులైను వేసి పనులు చేస్తున్నారు. పనులు పూర్తవగానే ఉన్నతాధికారుల పరిరక్షణలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నాం. పనులు జరిగే ప్రదేశాల ప్రభావిత ప్రజలకు పనుల గురించి వివరిస్తున్నాం

- శ్రీధర్, ఆర్‌డబ్ల్యుఎస్, ఇంజనీర్ ఆత్రేయపురం.

పోలింగ్ నిర్వహణపై సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి-అమలాపురం

కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ శుక్లా

భారత ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా ఆచరిస్తూ ఎన్నికల సిబ్బందికి ఇచ్చే తపాలా బ్యాలెట్లు దుర్వినియోగం కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు త్వరలో నిర్వహించనున్న పార్లమెంట్ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలలో తపాలా బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై ఎన్నికల సిబ్బందికి అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. తపాలా బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకునే వారు ఫారం-13 ఎ ఓటరు ధ్రువీకరణ పత్రం పూర్తిగా వివరాలతో నింపి సంతకం చేసి గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ చేయించి డిక్లరేషన్ ఇవ్వాలని సూచించారు. ఫారం 13 బి కవరు లోపలి తపాలా బ్యాలెట్ మాత్రమే పెట్టాలని బ్యాలెట్ పేపర్‌పై, టిక్కు లేదా క్రాస్ మార్క్ ఓటింగ్ మాత్రమే చేయాలని బ్యాలెట్ పేపర్ వెనుక భాగంలో ఆర్‌ఒ సంతకం స్టాంప్ సహా ఉండాలని ఆ యొక్క కవర్‌పై బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్లు తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. పారం 13సి - కవరు బిలో 13 బి తపాలా బ్యాలెట్ 13 ఏ డిక్లరేషన్ విడివిడిగా కవర్లో పెట్టి సీల్ చేయాలన్నారు. కవర్‌పై సంతకం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగి డిక్లరేషన్‌లో సంతకం లేకపోవడం డిక్లరేషన్‌లో బ్యాలెట్ పేపర్ సీరియల్ నంబర్ రాయక పోవడం గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ లేకపోవడం, ఓటేసిన తపాలా బ్యాలెట్‌ను 13 బి కవరులో పెట్టకపోవడం, సీలు వేయక పోవడం, తపాలా బ్యాలెట్, డిక్లరేషన్ కలిపి ఒకే కవరులో పెట్టడం. బ్యాలెట్లో ఓటర్ సంతకం చేయడం, ఓటు రహస్యతను కాపాడకపోవడం వల్ల ఆ యొక్క తపాలా బ్యాలెట్లు తిరస్కరించే అవకాశం ఉందన్నారు. తపాలా బ్యాలెట్లు దుర్వినియోగం కాక తపాలా బ్యాలెట్లను సిబ్బంది విధులు నిర్వహించే ప్రాంతాల సమీపంలోని ప్రత్యేక కేంద్రాల్లో సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి తపాలా బ్యాలెట్లు ఇవ్వడం జరుగుతుందని ఎన్నికల సిబ్బందికి ఇచ్చే తపాలా బ్యాలెట్లు దుర్వినియోగం కాకుండా చూసేందుకు ఎన్నికల కమిషన్ సిఫార్సు మేరకు ప్రభుత్వం ఇటీవల నిబంధనల్ని మార్చిందన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందికి, సర్వీస్ ఓటర్లు అనగా ఆర్మీ జవాన్లు, వికలాంగులు, 85 సంవత్సరాలు వయసు పైబడిన వారు తపాలా బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులని ఆయన స్పష్టం చేశారు. తపాలా బ్యాలెట్ ఓటు హక్కును నిబంధన మేరకు సిబ్బందికి వర్తింపజేయాలని ఆయన సూచించారు. ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగినా ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 12 ఎ ద్వారా తపాలా బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తపాలా బ్యాలెట్ నిర్వహణ ప్రక్రియను పూర్తిగా వీడియోగ్రఫీ ద్వారా చిత్రీకరించాలన్నారు. పోలింగ్ ఏజెంట్ల సమక్షంలోనే తపాలా బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలు నిర్వహించాలన్నారు. తపాలా బ్యాలెట్ ఓటింగ్ విధానంపై సిపిఒ ఎన్నికల సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన పెంపొందించారు. ప్రయోగాత్మకంగా తపాలా బ్యాలెట్ ఓటు హక్కు వినియోగంపై రహస్య పోలింగ్ ప్రక్రియను సిబ్బందితో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు, ఏడు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు కలెక్టరేట్ ఎఒ సిహెచ్.వీరాంజనేయప్రసాద్ కో ఆర్డినేషన్ అధికారి టి.వైద్యనాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సెప్టిక్ ట్యాంక్ వాహనాల అందజేత

ప్రజాశక్తి-అమలాపురం

పురపాలక సంఘం పరిధిలోని మూడు సఫాయి కర్మచారీ సంఘాలకు సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలను మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి కమిషనర్ ఎస్.మనోహర్ సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ కె.వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

ప్రజాశక్తి -మామిడికుదురు

సమావేశంలో మాట్లాడుతున్న గంటి హరీష్ మాధుర్

టిడిపి, జనసేన అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని టిడిపి పార్లమెంటరీ ఇన్‌ఛార్జి జి.హరీష్ మాధుర్ అన్నారు. గోగన్నమఠంలో తెలుగు రైతు ఉపాధ్యక్షుడు సాగి పాపయ్య రాజు ఇంటి వద్ద పార్టీ మండల అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో హరీష్ మాధుర్ మాట్లాడారు. నియోజకవర్గంలో టిడిపికి నిజమైన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని, అందరి భాద్యత తాను తీసుకుంటానని చెప్పారు. మంగళగిరిలో నిర్వహిస్తున్న జయహో బిసి డిక్లరేషన్ కార్యక్రమానికి రాజోలు నుంచి భారీగా బిసిలు పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుబ్బల శ్రీనివాస్, అడబాల యుగంధర్, ఎంపిపి కేతా శ్రీనివాస్, సాగి పాపయ్య రాజు, సాగి సత్యనారాయణ రాజు, భూపతిరాజు బొజ్జియ్య రాజు, భూపతిరాజు రంగరాజు, చాగంటి స్వామి, రాపాక నవరత్నం, వర్థినీడి బాబ్జి, రుద్రరాజు వెంకటరామరాజు, అడబాల సాయి, మోకా పార్వతి, లంకే శ్రీనివాస్, కడలి కృష్ణమోహన్, అప్పారి వెంకటేశ్వరావు, ఉండ్రు శ్రీరామరావు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపీ బోస్

కె.గంగవరం మండల పరిషత్ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ సోమవారం పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పింఛన్లు, జగనన్న కాలనీల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి, వైసిపి నాయకులు పెట్టా శ్రీనువాసు, జెడ్‌పిటిసి ఒబులునేని వరలక్ష్మి, రామచంద్రపురం మండల అధ్యక్షులు అంబటి భవాని, వైస్ ఎంపిపి దూడల నాగేశ్వరావు, నీతిపూడి మధుబాల, మండల సచివాలయ కన్వీనర్ తోకల శ్రీను, వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి, కె.గంగవరం సర్పంచ్ కోటి వెంకట్రావు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

పలువురికి బిఎండి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-మండపేట

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

స్థానిక సాయి తేజశ్విని ఆర్థో అండ్ న్యూరో ఫిజియో థెరపీ సెంటర్‌లో పిఎంపి అసోసి యేషన్ ఆధ్వర్యంలో సోమవారం బిఎండి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఎముకల సాంద్రత తెలుసుకుని ఎముకల బలానికి కావాల్సిన కాల్షియం మాత్రలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వై.మహేష్ మాట్లాడుతూ 40 ఏళ్ల దాటిన స్త్రీలు, పురుషులు కాల్షియం మాత్రలు డాక్టర్ సలహా మేరకు వాడుతూ బలమైన ఆహారం, పండ్లు తీసుకోవాలన్నారు. డాక్టర్ బల్లా తేజస్వని మాట్లాడుతూ ఫిజియోథెరపీ పేషెంట్లకు నొప్పులకు తగిన ఎక్సర్ సైజులు తెలిపారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోన సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇటువంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎంసి అసోసియేషన్ సభ్యుడు మారిశెట్టి సత్యనారాయణ, వానపల్లి కనకరాజు, ఎం.చంద్రశేఖర్, తోరం రాము పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

మండపేటలో ఓటరు చైతన్య యాత్ర

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణంలో అన్నపూర్ణ హైస్కూల్ ఆధ్వర్యంలో సోమవారం ఓటరు చైతన్య యాత్ర నిర్వహించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం నుంచి కలువ పువ్వు సెంటర్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఓటర్లు స్వేచ్ఛాయుతంగా ప్రలోభాలకు దూరంగా ఉంటూ ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటుకు డబ్బులు వద్దు మంచి రాజకీయ నాయకుడు ముద్దు అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు.

ఇంగ్లీష్ పరీక్షకు 15 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-మండపేట

రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు 15 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షకు 209 మంది హాజరు కావలసి ఉండగా 194 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డివివిఎన్‌ఆర్.రెడ్డి తెలిపారు.

అవగాహన కల్పిస్తున్న ఎంఇఒ మోకా ప్రకాష్

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

విద్యార్థులు కష్టపడి కాక ప్రణాళికాబద్ధంగా చదివితే ఫలితాలు సాధించవచ్చని ఎంఇఒ-2 మోకా ప్రకాష్ అన్నారు. తొండవరం హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నిర్మాణ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి రాజశేఖర్ మాట్లాడుతూ 10 తరువాత ఏయే కోర్సులు చదవాలి, ఏయే కోర్సులకు ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. సంస్థ తరపున కెరియర్ గైడెన్స్‌పై విద్యార్థులందరికీ ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. సంస్థ సిఇఒ మయూర్ పట్నాల, జిల్లా కో ఆర్డినేటర్ మైలవరపు రవీంద్రనాత్‌కు హెచ్‌ఎం పి.వి.కేశవాచార్యులు, ఉపాధ్యాయులు బి.రామాంజనేయరావు, ఎం.చంద్రరావు, కె.వెంకటేశ్వరరావు, ఎవి.అప్పారావు, ఎం.వెంకటేశ్వరరావు, కె.గణేష్ నరసింహారావు, పి.త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీదారుల సంతృప్తే ధ్యేయంగా స్పందన

ప్రజాశక్తి-అమలాపురం

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ శుక్లా

జగనన్నకు చెబుదాం-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాల్లో అందిన అర్జీలను నాణ్యతా ప్రమాణాలు, అర్జీదారుల సంతృప్తే ధ్యేయంగా పరిష్కరించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లాస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని గోదావరి భవన్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమాలను జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లుతో కలిసి జిల్లావ్యాప్తంగా అర్జీదారుల నుంచి అందిన వినతులను మర్యాద పూర్వకంగా సావధానంగా విని నిబంధనలకు అనుగుణంగా ఉన్న పరిష్కారం కొరకు అర్జీలను స్వీకరించారు. ఈ యొక్క అర్జీలను సత్వరం పరిష్కరించాల్సిందిగా స్థానికంగా అందుబాటులో ఉన్న ఆయా శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మండల స్థాయి నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత తహశీల్దార్లు, ఎంపిడిఒలతో వర్చువల్ విధానంలో సంప్రదించి అర్జీదారులకు తగు పరిష్కార మార్గాలు చూపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 226 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ప్రతి వినతినీ క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారిస్తూ నాణ్యమైన పరిష్కార మార్గాలు అర్జీదారుడు సంతప్తి చెందే స్థాయిలో చూపుతూ అర్జీదారులలో విశ్వసనీయతను పెంపొందించాలన్నారు. గడువు దాటిన అర్జీలు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఒ వెంకటేశ్వర్లు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్.మధుసూదన్, జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకులు శివరామ్‌ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర, ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్రావు, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి కె.భీమేశ్వరరావు, డిఆర్‌ఎడి పీడీ వి.శివశంకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఆలమూరులో బాబు ష్యూరిటీ..

ప్రజాశక్తి - ఆలమూరు

సమావేశంలో మాట్లాడుతున్న సంజీవ్

మహిళలకు పెద్దపీట వేసి, వారి పురోభివృద్ధికి టిడిపి, జనసేన కృషి చేస్తున్నాయని తెలుగుదేశం పార్టీ యువనేత బండారు సంజీవ్ అన్నారు. మండల కేంద్రంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా మహిళా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలను వంటింటి నుండి సమాజంలోకి తీసుకొచ్చి ప్రోత్సహించింది ఎన్‌టిఆర్ అని చెప్పారు. సమాజంలో మహిళలు శక్తివంతులుగా ఎదగడానికి పార్టీ అధినేత చంద్రబాబు కృషిని ప్రముఖంగా చెప్పుకోవాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీల విజయానికి అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా కార్యకర్తలు, పార్టీ అగ్రనేతలు పాల్గొన్నారు.

అంతరిక్ష ప్రయోగాలపై అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఇస్రో శాస్త్రవేత్త

అంతరిక్ష ప్రయోగాలు, ఉపగ్రహాలు రాకెట్ల ప్రయోగం, భారతదేశ పాత్ర అంశాలపై ఇస్రో మాజీ సైంటిస్ట్ యాళ్ల శివప్రసాద్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండలంలోని హసన్‌బాద జిల్లా పరిషత్ హైస్కూల్లో హెచ్‌ఎం పిఎస్‌బిఎస్‌కె.సుందరి అధ్యక్షతన 8, 9, 10, తరగతుల విద్యార్థులకు సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. భారత అంతరిక్ష పరిశోధనలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పాత్రను, అంతరిక్షం కక్షలో రాకెట్ల ప్రయోగాలు, వాణిజ్య ఉపగ్రహాల తయారీ, నాసాకు దీటుగా సాగుతున్న భారతదేశ అంతరిక్ష ప్రయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పిల్లి రాంబాబు పదో తరగతి విద్యార్థులు ప్రిపరేషన్ విధానం, ఎక్కువ మార్కులు సాధించడం, ఆరోగ్యం వంటి విషయాలను వివరించారు. దొంతంశెట్టి వీర ప్రకాష్, పాల్గొన్నారు.

ప్రసాదం అందిసున్న సహాయ కమిషనర్ మాధవి

అన్నదానానికి రూ.10 వేల విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్‌కు సామర్లకోట మండలం జి.మేడపాడు వాసులు జమి ఏసుకృష్ణ, గంగా భవానీ దంపతులు సోమవారం నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.10 వేల విరాళం అందించారు. ఆలయ సహాయ కమిషనర్ మాధవి, ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీనివాస్, కొమ్ముల సూరిబాబు ఆలయ అర్చకులు, సిబ్బంది దాతలకు స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదం అందజేశారు.

బిసి డిక్లరేషన్ సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-అయినవిల్లి

టిడిపి రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించే బిసి డిక్లరేషన్ సభను జయప్రదం చేయాలని టిడిపి బిసి సాధికార ఎంబిసి కన్వీనర్ పెంద్ర రమేష్ పిలుపు ఇచ్చారు. సోమవారం నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బిసిలను అన్ని రకాలుగా అభివద్ధి చేయడమే లక్ష్యంగా డిక్లరేషన్ భారీ సభ నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

నేరాలు ఘోరాలు

గాయపడ్డ యువకుడు మృతి

ప్రజాశక్తి -మామిడికుదురు

నగరం మల్లాయిపాలెంలో సోమవారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన పెదపట్నంకు చెందిన రాయుడు దుర్గా ప్రసాద్ (19) సోమవారం మృతి చెందినట్టు నగరం ఎస్ఐ పి.సురేశ్ తెలిపారు. బైకుపై వస్తున్న దుర్గా ప్రసాద్‌ను ఆదివారం రాత్రి ఇటుకల లోడుతో వస్తున్న బొలెరో వాహనం ఢీకొట్టడంతో గాయపడ్డాడు.జ చికిత్స కోసం కాకినాడ జిజిహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణించరని తెలిపారు.

సారా విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - కడియం

మండలంలో బుర్రిలంకలో సారా అమ్ముతున్న తీగిరెడ్డి నాగేశ్వరావును అరెస్టు చేశామని కడియం సిఐ బి.తులసీధర్ తెలిపారు. అతని నుంచి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుని న్యాయస్థానంలో హాజరు పరిచామన్నారు. మండలంలో నాటుసారా అమ్మినా, తయారు చేసిన వారి వివరాలు తెలియజేయాలని ప్రజలకు సూచించారు,. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

గంజాయిని పరిశీలిస్తున్న ఎస్ఐ నాగరాజు

16 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి- గోకవరం

16 కేజీల గంజాయిని స్వాధీనం, ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌పి జగదీష్, నార్త్ జోన్ డిఎస్‌పి శ్రీనివాసుల ఆదేశాల మేరకు కోరుకొండ సిఐ నాగమురళి పర్యవేక్షణలో గోకవరం ఎస్ఐ నాగరాజు సిబ్బందితో సోమవారం దాడులు నిర్వహించారు. మండలంలోని కొత్తపల్లి శివారు 8 ప్లాస్టిక్ సంచుల్లో గంజాయిని రవాణా చేస్తుండగా పట్టుకున్నారు. ఒడిశాకు చెందిన అక్షయ్ రైటా, జిబిట్ రైటా అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి నుంచి 16 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలులు రూ.80వేలు ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు పంపామని ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఈ దాడిలో గోకవరం పోలీసులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుట వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి- జగ్గంపేట

జగ్గంపేట పోలీస్ స్టేషన్ ముందు వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. గోకవరం మండలం కామరాజుపేటకు చెందిన బాలిక జగ్గంపేట మండలం జె.కొత్తూరులో అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటోంది. జగ్గంపేటలోని ఓ ప్రయివేటు కాలేజీలో ఇంటర్ చదువుతోంది. ఈ నెల ఒకటో తేదీన బాలిక అదృశ్యమైంది. దీంతో ఆమె తండ్రి జగ్గంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కామరాజు పేటకు చెందిన ఇంటర్ చదువుతున్న యువకునిపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణలో బాలిక యువకునితో వెళ్లినట్టు గుర్తించారు. అతని తల్లిదండ్రులను, విద్యార్థి స్నేహితులను విచారణ నిమిత్తం జగ్గంపేట పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి రెండు రోజుల నుంచి విచారణ చేస్తున్నారు. అందులో ఒక విద్యార్థికి ఇంటర్ పరీక్షలు ఉండడంతో పరీక్ష రాసి తిరిగి పోలీస్ స్టేషన్‌కి రావాల్సిందిగా సూచించారు. దీనికి బాలిక తండ్రి నిరాకరించాడు. విచారణ సరిగా జరగట్లేదని మనస్థాపానికి గురైన బాలిక తండ్రి పోలీస్ స్టేషన్ వద్దే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే పోలీసులు అతన్ని చికిత్స నిమిత్తం ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

డిప్యూటీ తహశీల్దారుగా విజయరేఖ

ప్రజాశక్తి - ఆలమూరు

డిటి విజయరేఖ

మండల డిప్యూటీ తహశీల్దారుగా కె.విజయరేఖ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జనరల్ ఎలక్షన్స్ బదిలీల్లో భాగంగా ఆమె రాయవరం మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన డిటి జానకి రామయ్య బదిలీపై రాయవరం వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మండలంలో ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.


నూతన కార్యవర్గం

రజకుల సంక్షేమానికి చర్యలు అవసరం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రజకులు అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రజక సంఘం డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బళ్ల గేటు సెంటర్‌లోని రజక కమ్యూనిటీ హాల్లో సోమవారం అమలాపురం తాలూకా రజక సంఘం అధ్యక్షుడు పేట ఏడుకొండలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడుకొండలు మాట్లాడారు. ప్రభుత్వాలు రజకుల అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని, ప్రతి జిల్లా కేంద్రంలోనూ రజక కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి ఎకరం స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, గ్రామాల్లో రజక సంఘాలకు చెరువులను లీజుకివ్వాలని, అధునాతన దోబీ ఘాట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ముమ్మిడివరం అభివృద్ధికి కృషి : దాట్ల

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి పథంలోకి తీసుకువెళ్లడమే ధ్యేయంగా రాబోవు ఎన్నికల్లో టిడిపి జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని పార్టీ కార్యాలయంలో సోమవారం పట్టణ పార్టీ అధ్యక్షుడు దొమ్మేటి రమణ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడంతో పాటు అపరిష్కృతంగా ఉన్న పెండింగ్ వంతెనలు, రోడ్లు, గోదావరి నదీ తీర ప్రాంతంలో రివిట్‌మెంట్ పనులను పూర్తి చేసి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. దీనిలో భాగంగా మంగళవారం ఐ.పోలవరం మండలం మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయం వద్ద ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి, జనసేన పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, సబ్బతి ఫణీశ్వరరావు, చిక్కాల అంజిబాబు, కాశి రామచంద్ర రావు, గోనిమడతల రాజా, కాకి మాణిక్యం, రెడ్డి శ్రీను, విక్రమ్ షేట్, శీలం వెంకట రమణ, దువ్వూరి రామకృష్ణ, నిమ్మన వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దాట్ల సుబ్బరాజు

బిసి సంఘం జిల్లా అధ్యక్షునిగా విత్తనాల ప్రభాకర్

ప్రజాశక్తి - పి.గన్నవరం

బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా విత్తనాల ప్రభాకర్ నియమితులయ్యారు. సోమవారం సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు ఆధ్వర్యాన నిర్వహించిన సమావేశంలో ప్రభాకర్‌కు నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి క్రాంతి కుమార్, కడలి శివరామ్, సంసాని శ్రీనివాస్, బొంతు శ్రీనివాస్, విత్తనాల ప్రభాకర్, గుత్తుల ధర్మ, పెచ్చెట్టి రాంబాబు పాల్గొన్నారు.

నల్లా, బివివిలకు గౌరవ డాక్టరేట్‌లు

ప్రజాశక్తి-అమలాపురం

ప్రముఖ సాహితీవేత్తలు శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్ష, కన్వీనర్లు నల్లా నరసింహమూర్తి, బివివి.సత్యనారాయణకు తెలంగాణా భాషా సాంస్కృతిక సంస్థ, గుర్రం జాషువా స్మారక కళాపరిషత్, హైదరాబాద్ క్రిస్టియన్ యూనివర్సిటీ సంయుక్తంగా గౌరవ డాక్టరేట్‌లు అందించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో డాక్టర్ జె.విద్యాసాగర్, బిసప్ కాటూరి ప్రభుదాస్, జెసిపిఎఫ్ మినిస్ట్రీస్ ఫౌండర్ వీరికి గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశారు. వీరికి డాక్టరేట్ లభించడంపై శ్రీశ్రీకళా వేదిక జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, మహిళా జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు వెంకటరాజు, నాని రాజు అభినందనలు తెలిపారు.

సమస్యలపై కలెక్టర్‌కు వెలుగు యానిమేటర్ల వినతి

ప్రజాశక్తి-అమలాపురం

డ్వాక్రా వెలుగు యానిమేటర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ జనవరి 29న చలో విజయవాడ కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలపై వెంటనే జిఒలు ఇవ్వాలని, విఒలందరికీ హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, కాల పరిమితి సర్కులర్ రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ.10 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు జ్యోతి, ప్రధాన కార్యదర్శి వెంకటలక్ష్మి, శ్యామల, సుబ్బలక్ష్మి, సుమలత, నాగమణి, రత్నకుమారి పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ కార్యవర్గం ప్రమాణం

ప్రజాశక్తి-కొత్తపేట

సమాజంలో ప్రజా సమస్యల పరిష్కార విషయంలో జర్నలిస్ట్‌ల పాత్ర ప్రధానమైనదని ఆర్‌డిఒ జివివి.సత్యనారాయణ, డిఎస్‌పి కె.వి.రమణ అన్నారు. మండలంలో సోమారం నిర్వహించిన ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపిపి మార్గన గంగాధరరావు, ఎంపిడిఒ కె.వాణి పాల్గొన్నారు. ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షునిగా జగతా రాంబాబు, అధ్యక్షునిగా వేగిరౌతు శ్రీను, ప్రధాన కార్యదర్శిగా మట్టపర్తి జితేంద్రకుమార్, ట్రెజరర్‌గా శ్రీఘాకోళ్లపు బాబి, ఉపాధ్యక్షునిగా గెద్దం సురేష్, నామాడి రాజేంద్ర ప్రసాద్, జాయింట్ సెక్రటరీలుగా అడపా ప్రసాద్ చోడపనీడి ఏసు ప్రమాణ స్వీకారం చేశారు.

నామన రాంబాబుకు పరామర్శ

ప్రజాశక్తి-కొత్తపేట

జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నామన రాంబాబును మామిడికుదురు మండలం మగటపల్లిలో సోమవారం కొత్తపేటకు చెందిన టిడిపి నాయకులు పరామర్శించారు. నామన రాంబాబు సతీమణి కృష్ణవేణి ఇటీవల మృతి చెందారు. టిడిపి నాయకులు కంఠంశెట్టి శ్రీనివాస్, బండారు సత్తిబాబు, ముత్యాల బాబ్జి, బండారు వీరన్న కాపు, గుబ్బల మూర్తి తదితరులు పరామర్శించారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

కక్షిదారులు రాజీ పడదగ్గ కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని ముమ్మిడివరం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మహమ్మద్ రహంతుల్లా సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో ఈ నెల 16న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో విస్తత ప్రచారం చేసి రాజీ పడదగ్గ కేసులైన సివిల్, క్రిమినల్, ఎంసి, డివిసి, ఎన్ఐ యాక్ట్, ల్యాండ్ కేసులు (సివిల్) బిఎస్ఎన్ఎల్‌కు సంబంధించిన కేసులు రాజీ చేసుకోవచ్చునన్నారు. వీటిపై అడ్వకేట్స్, పోలీసులు కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు.

కళ్యాణోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కొత్తపేట

మహాశివరాత్రి సందర్భంగా పలివెల గ్రామంలో ఉమాకొప్పేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవాల పోస్టర్, ఆహ్వాన పత్రికలను ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ భమిడిపాటి లక్ష్మీనారాయణ, ఎంపిపి మార్గాన గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడిపి వాణిజ్య విభాగం ఉపాధ్యక్షునిగా దేశంశెట్టి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మాజీ జెడ్‌పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నుంచి లక్ష్మీనారాయణకు సోమవారం నియామక ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తనను నియమించిన అచ్చెన్నాయుడు, పార్టీ పెద్దలకు లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకంపై టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

అభివృద్ధి ప్రదాత బాలయోగి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

లోక్‌సభ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి అభివృద్ధి ప్రదాత అని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. బాలయోగి వర్ధంతి సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో బాలయోగికి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, బూసి బుజ్జిదొర, నాయకులు చీకట్ల ఏసుబాబు, సలాది శ్రీనివాసరావు, మధుర ప్రతాప్, వంగలపూడి నరసింహమూర్తి, కడలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ

వైద్య సిబ్బందికి అభినందన

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట, ముక్కామల పి హెచ్‌సి పరిధిలో పల్స్ పోలియో లక్ష్యాలు పూర్తి చేసిన వైద్యాధికారులు, సిబ్బందిని సోమవారం డిఎండి హెచ్ఒ దుర్గారావు దొర అభినందించారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా అంబాజీపేట బస్టాండ్ వద్ద పోలియో కార్యక్రమాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెవిఎస్ఆర్ ప్రసాద్, ఎంఎల్ హెచ్‌పి సుభాషిణి, సంధ్య పాల్గొన్నారు.

యానాం వార్తలు

భూమి పూజలో పాల్గొన్న ఎంఎల్ఎ అశోక్

అభివృద్ధి పనులకు భూమి పూజ

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ భూమి పూజ చేశారు. ఆది ద్రావిడ సంక్షేమ శాఖ, ఎంఎల్ఎ నిధులు సుమారు రూ.1.55 కోట్ల వ్యయంతో త్యాగరాయ వీధి, బెజవాడ గార్డెన్స్, మెట్టకూరు ఆది ఆంధ్ర పేట, నవాజ్ గార్డెన్స్, రాజరాజేశ్వరి నగర్, వాసవి నగర్, చెల్లి గార్డెన్, ధరియాల తిప్ప గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీలు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మహిళలు తమ సమస్యలను ఎంఎల్ఎకి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, పిడబ్ల్యూడి ఇఇ చంద్రశేఖరన్, ఎఇ కాళ్ల నాగరాజు, చెల్లి గోపీనాథ్, ఆదినారాయణ, కాంట్రాక్టర్లు గాలి వీరభద్రరావు, బండారు సంతోష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ చేస్తున్న కంపెనీ ప్రతినిధులు

జాబ్ మేళాలో 32 మంది ఎంపిక

ప్రజాశక్తి - యానాం

స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నిర్వహించిన జాబ్ మేళాలో 60 మంది హాజరు కాగా 32 మంది ఎంపికయ్యారని ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణసుధాకర్ తెలిపారు. రాబోయే మూడు నెలల్లో మరిన్ని కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించుటకు ఆయా కంపెనీలు సమ్మతించాయని తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఓరియంట్ ఎలక్ట్రానిక్స్, ప్రీమియర్ ఎనర్జి ప్రయివేట్ లిమిటెడ్, జిఆర్ అసోసియేట్స్, రుచిత అసోసియేట్, హైదరాబాద్ ఏజెన్సీలు పాల్గొన్నాయి.

రెండు రోజుల్లో ఫ్లెక్సీలు తొలగించాలి

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలో వివిధ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లను రెండు రోజుల్లో తొలగించాలని ఎన్నికల అధికారి మునిస్వామి ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. లోక్ సభ ఎన్నికలు జరగనున్న తరుణంలో యానాం నియోజకవర్గంలో ఎన్నికల నియమావళి అమలులోకి రానున్నదని ఈ నేపథ్యంలో ప్రజలందరూ తమ తమ నివాసాలు, షాపులు, బహిరంగ ప్రదేశాల్లో ఉన్న ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లను రెండు రోజుల్లో తొలగించాలని లేనియెడల వాటిని ప్రభుత్వ సిబ్బంది తొలగించి దాని నిమిత్తం అయ్యే ఖర్చును సంబంధిత వ్యక్తుల నుంచి లేదా సంస్థల నుంచి వసూలు చేస్తామన్నారు. తొలగించిన సామాగ్రిని వారికి తిరిగి ఇవ్వడం జరగదన్నారు. ప్రజలందరూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

పేదల సొంతింటి కల సాకారం

ప్రజాశక్తి-రామచంద్రపురం

పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని వైసిపి రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. సోమవారం ద్రాక్షారామలో ఏర్పాటు చేసిన ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గంలో సుమారు అయిదు వేల మందికి ఇళ్లు మంజూరయ్యాయని, లబ్ధిదారులందరికీ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసి పట్టాల పంపిణీ చేసిందని ఆయన గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని వారందరికీ ఇల్లు కట్టించిన జగన్ మేలును మరవకూడదని తిరిగి వైసిపి పార్టీని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంపిపి అంబటి భవాని మాట్లాడుతూ నిరుపేదలు కూలి చేసుకుని బతకడం కష్టమైన ఈ రోజుల్లో అద్దె ఇంటిలో ఉండి అద్దెలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో జగన్ నిర్మించిన కాలనీల వల్ల ఎంతో మేలు జరిగిందన్నారు. తహశీల్దారు ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో 200 ఎకరాలు ఇళ్ల స్థలాలు సమీకరించామని సుమారు అయిదు వేల మందికి లబ్ధిదారులతో నాలుగు వేల మందికి రిజిస్ట్రేషన్ కూడా పూర్తి చేశామని వివరించారు. గ్రామ సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్ కుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వాసంశెట్టి శ్యామ్, సర్పంచులు పీవీవి రమణ, కొత్తపల్లి అరుణ, అనిశెట్టి రామకష్ణ, పెమ్మిరెడ్డి దొరబాబు, వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ సాదే రాజేష్ కుమార్, అంబటి తుకారాం, కొత్తపల్లి రాంబాబు పాల్గొన్నారు.

కోడూరుపాడులో ఈ పంట తనిఖీ

ప్రజాశక్తి-అమలాపురం (అల్లవరం)

అల్లవరం మండలం కోడూరుపాడులో సోమవారం ఈ పంట సామాజిక తనిఖీ గ్రామ సభ ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వి బోసు బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా బోసు బాబు మాట్లాడుతూ అల్లవరం మండలంలో దాళ్వా పంట కాలంలో 4,305 ఎకరాల్లో వరి ఈ పంట నమోదు చేసినట్టు చెప్పారు. సుమారు 2,422 మంది రైతులు పంట సాగు చేస్తున్నారన్నారు. ఈ పంట జాబితాను సామాజిక తనిఖీ కోసం ఈ నెల 7న ప్రదర్శిస్తామన్నారు. ఈ పంట జాబితాలో తప్పులు ఏమైనా ఉంటే అర్జీలు రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ సిబ్బందికి ఈ నెల 5 తారీఖు లోపు ఇవ్వాలని రైతులకు సూచించారు. 18 రైతు భరోసా కేంద్రాల్లో ఈ పంట జాబితా ప్రదర్శించి గ్రామ సభలు నిర్వహించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇళ్ల శేషగిరిరావు, మండల వ్యవసాయ అధికారి ఎన్‌వివి.సత్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షులు కొనుకు బాపూజీ, విఆర్ఒ నాగేంద్ర, పంచాయతీ కార్యదర్శి చిక్కం శ్రీనివాస్, గ్రామ వ్యవసాయ సలహా మండలి చైర్‌పర్సన్ ఆకుల శ్రీనివాస్, రైతులు నక్కా రామారావు, కొక్కెరిమెట్టి మహాలక్ష్మి, వ్యవసాయ విస్తరణాధికారి జి.శివ మోహన్, బి.యుగా శ్రావణి పాల్గొన్నారు.

ప్రభుత్వాలకు ఓటు బ్యాంకుగానే బిసిలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలను ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్నాయని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు అన్నారు. ద్రాక్షారామ భీమేశ్వరాలయానికి వచ్చిన ఆయనను వెంకటాయపాలెంలో సంఘం గౌరవాధ్యక్షుడు రాయుడు చంద్రరావు ఇంటివద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని ప్రధాని మోడీ బిసి జపం చేస్తారని, తాను బిసినని చెప్తారని కానీ 75 ఏళ్లుగా బిసిలకు న్యాయం జరగలేదని చెప్పారు. జంతువులు ఎన్ని ఉన్నాయో గణన చేస్తున్న ప్రభుత్వాలు బిసిలు ఎంత మంది ఉన్నారో కుల గణన చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిసిల ఓట్లతో గద్దెనెక్కుతున్న నాయకులు తరువాత తమను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించరాఉ. రాష్ట్రంలోని బిసిలంతా ఒకే తాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర పర్యటన పూర్తి చేసామని కోనసీమ జిల్లాలను బిసి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. బిసిల హక్కుల కోసం ఉద్యమాలు, పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో బిసిలకు ఒక పార్టీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమెల్లి సతీష్ కుమారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ద్వారకా శ్రీను, కడలి శివరాం, రామకష్ణ, కలిదిండి వెంకట సుబ్బారావు, కాజా జగన్నాథం, రాయుడు భాస్కర్‌రావు, యల్లమెల్లి రవి, రాయుడు మోహన్ రావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్నశంకర్రావు

చెల్లూరులో బాబు ష్యూరిటీ..

మండపేట : రాయవరం మండలంలోని చెల్లూరులో 'బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఇంటింటికీ పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరిగి ఈ ఐదేళ్లలో వైసిపి చేసిన తప్పిదాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం తీరుతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు అండగా ఉంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైఎస్.జగన్ ఎవరికీ న్యాయం చేయలేకపోయారన్నారు. అమ్మఒడి పేరిట తల్లులకు నరకం చూపారని, ప్రతి పథకానికీ నిబంధనల పేరిట తూట్లు పొడిచారని చెప్పారు. పెట్టే ఉద్దేశం లేని నాయకునికి అధికారం ఎందుకని ఆయన ప్రశ్నించారు. నిరంకుశ పాలనకు ఓటుతో చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్: 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్ఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూయలరీ ప్రక్కన, అమలాపురం.
- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం.
- డోర్ నెం.6-7-21/8, ఫస్ట్‌ఫ్లోర్, సాయికాంప్లెక్స్, వివేక జూ॥ కాలేజి ఎదురు, బాలాజీరోడ్డు, తుని - 533401. ఫోన్ : 9121068612

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-03-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1,578.0 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
AMALAPURAM AREA CELL NO-80088 12798

పెద్దాపురం పురపాలక సంఘం
ఇంజినీరింగ్ విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

ఆర్.ఒ.సి. నెం. 108/2022-E1, తేది.04-03-2024

పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో 1 పనిని, MP-Lads నిధులతో 2 పనులు, సాధారణ నిధులతో 12 పనులను మొత్తం రూ. 41,59,400/-లతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరడమైనది.

బిడ్ డాక్యుమెంట్ లభ్యత (ఆన్ లైన్) : ది.02-03-2024 తేదీ సాయంత్రం 10.00 గం॥ల నుండి
బిడ్ దాఖలు ముగింపు తేది : ది.06-03-2024 తేదీ ఉదయం 11.30 గం॥ల వరకు

ఇతర వివరములు : www.tender.apeprocurement.gov.in
Phone Nos. 9849905811, 9849907062

సం/- కమిషనరు
పెద్దాపురం పురపాలక సంఘం

గ్రామపంచాయతీ కార్యాలయం, మలికిపురం
టెండరు ప్రకటన

ర.క. నెం.8/2024 తేది.04-03-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం, మలికిపురం గ్రామపంచాయతీనకు ఈ దిగువ నుదహరించిన సామాగ్రి సరఫరా చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు దాఖలునకు 20-03-2024 సం॥రం తేదీ బుధవారం మధ్యాహ్నం గం॥ 3.00ల వరకు మాత్రమే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. తదుపరి ఏవిధమైన టెండర్లు స్వీకరించబడవు. అదేరోజు మధ్యాహ్నం గం॥ 3.30లకు అప్పటికి హాజరైన టెండరుదార్లు సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయగోరువారు ఈ దిగువ చూపిన విధముగా ధరావత్తు చెల్లించి క్రమమైన రశీదు పొంది టెండరునకు జతపర్చవలెను. ధరావత్తు కట్టని టెండర్లు స్వీకరించబడవు. మిగిలిన వివరములకై కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించగలరు.

వ.నెం.	వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1	పబ్లిక్ హెల్త్ సామాగ్రి	ది.01-4-2024 నుండి 31-3-2025 వరకు	200/-
2	స్టేషనరీ	ది.01-4-2024 నుండి 31-3-2025 వరకు	200/-
3	బుక్స్ & ఫారమ్స్	ది.01-4-2024 నుండి 31-3-2025 వరకు	200/-
4	వీధి లైట్లు రిపేరియర్	ది.01-4-2024 నుండి 31-3-2025 వరకు	200/-
5	ఆర్.డబ్ల్యూ.యస్. పైపులైను విడిభాగములు	ది.01-4-2024 నుండి 31-3-2025 వరకు	200/-

గమనిక: పంచాయితీ సాధారణ నిధుల నిల్వలను బట్టి ప్రాధాన్యత క్రమములో చెల్లింపులు జరుపబడును.

సం/- గెద్దం రాజ్యలక్ష్మి
సర్పంచ్, గ్రామపంచాయితీ, మలికిపురం

సం/- బి.హరి, పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, మలికిపురం

ప్రకటన
మహారాజశ్రీ కొవ్వూరు ప్రి॥ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 46/2021 OS 2/2014

DHR : శ్రీ వంగా వెంకటరమణ, తండ్రి : పోచయ్య, హిందూ, వయస్సు 58 సం॥, వ్యాపారం, డి.నెం.6-10-7, నంగాలమ్మ గుడి వీధి, నిడదవోలు, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా. ...NDDJCJC

Vs

శ్రీ యిమ్మిడి పల్లంరాజు, తండ్రి : సత్యనారాయణ, వయస్సు 45 సం॥, హిందూ, పురుషుడు, వ్యాపారం, డి.నెం.4-4-12, తాడిమళ్ల, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా. ...NDDJCJC

యీ నెంబరు డిక్రీ బాకీకి గాను యీ నెంబరు EP షెడ్యూలు యిస్థిహారులు దాఖలా JDR స్థిరాస్తిని ది.11-03-2024వ తేదీన ఉదయం గం॥10.30 ల నుండి పై కోర్టు వారి యెదుట వేలం వేయుదురు గాన కావలసినవారు పాడుకొనవచ్చును. మిగిలిన వివరములు పై కోర్టు నాజరు గారి వద్ద గాని లేక DHR తరపు Advocate గారి వద్ద గాని తెలుసుకొనవలెను.

షెడ్యూలు

East Godavari District, Nidadavole Sub Registry, Nidadavole Mandal, Tadimalla Grama Panchayati Area, Tadimalla Village, an extent of Ac.0.35 cents spread in R.S.No.275, an extent of Ac.0.33 cents spread in R.S.No.276, extent of Ac.0.32 cents spread in R.S.No.278, Total comes an extent of Ac.1.00 cents. **Bounded by : East** : Land of Nijampudi Srinivas, **South** : Land of Rantu Surayya, **West** : Puntha, **North** : Land of Nijampudi Srinivas.

DHR Value : Rs.8,00,000.00
Amina Value : Rs.10,00,000.00
వేలం తేదీ : 11-03-2024

P.Venkanna Babu, B.Com, B.L.,
Advocate,
Nidadavole, E.G.Dist., Cell : 93476 26143

వేలం ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం. 86 / 2018
ఓ.ఎస్.నెం.169 / 2012

డి. హెచ్ఆర్: ఆచంట వసంత రాయుడు
జే.డిఆర్.: కంచుమర్తి వీరబాబు

జే.డిఆర్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని పై కోర్టు వారి ఎదుట ది.21-03-2024 వ తేదీన ఉదయం గం. 10-30 ని. లగాయతు వేలం వేయబడును. కావున పాడదలచిన వారు వేలం షరతులు పై కోర్టులో గాని, డిక్రి హోల్డర్ తరపు అడ్వకేట్ గారి ఆఫీసులో గాని తెలుసుకుని వేలం పాట పాడుకొనవచ్చును.

షెడ్యూలు

తూర్పు గోదావరి జిల్లా - సామర్లకోట సబు రిజిస్ట్రి - పెద్దాపురం మండలం - చినబ్రహ్మదేవం గ్రామ పంచాయతి - చినబ్రహ్మదేవం గ్రామం - స.నెం. 126 - దగ్గర డోరు నెం.3-2 - పాత రామాలయం వీధి - 60 చ॥గ॥ ఖాళీ స్థలంకు హద్దులు:

తూర్పు: అ.10 లు కంచుమర్తి వీరబాబు గారి మిగిలిన స్థలం. **దక్షిణం:** అ.54 లు కంచుమర్తి సుబ్రహ్మణ్యం గారి ఖాళీ స్థలం కొంత మేర మరియు కంచుమర్తి శివ గారి ఖాళీ స్థలం కొంత. **పడమర:** అ.10 లు ఆచంట వసంతరాయుడు గారి ఖాళీ స్థలం. **ఉత్తరం:** అ.54 లు ఆచంట వసంతరాయుడు గారి ఖాళీ స్థలం కొంత మేర మరియు కంచుమర్తి వీరబాబు గారి ఖాళీ స్థలం కొంత మేర.

డి. హెచ్ఆర్. విలువ : రూ.50,000/-
జే.డిఆర్. విలువ : ఇవ్వలేదు
ఎఫ్.ఏ. విలువ .: రూ.1,00,000

దేవేంద్ర కుమార్ (జైన్)
డిక్రి హోల్డర్ తరపు అడ్వకేట్,
పెద్దాపురం, సెల్:9848481071